# నీతిమంతుడుగా తీర్చబడిన పాపి

## A Justified Sinner

**పాఠ్యోద్దేశము** : తప్పిపోయిన వారిపట్ల పరలోక సైన్యమునకు సంబంధముతో సంఘము పాలుపంచుకొనవలెను మరియు పాపి మారుమనస్సు పొందినప్పుడు వారితో కలిసి సంఘము సంతోషించవలెనని చూపుట.

**లేఖనభాగము** : లూకా 18:9-14.

## ఉపమానము చదువుట కొరకైన చారిత్రక విశ్లేషణ

**స్థలము** : యెరూషలేము ప్రాంతము కావచ్చును లేదా యేసు తను యెరూషలేము వెళ్ళు చున్నప్పుడు కావచ్చును, లూకా 17:11.

**సందర్భము** : "తామే నీతిమంతులమని తమ్ము నమ్ముకొని యితరులను తృణీకరించు కొందరితో ఆయన ఈ ఉపమానము చెప్పెను" లూకా 18:9.

**సమయము** : లోకపాపము యొక్క యేకైక పాపపరిహార్థబలిగా తన్నుతాను అర్పించుకొనుటకు ముందు యేసు సువార్త పరిచర్యలోని చివరి దినములు లూకా 19:1.

**శ్రోతలు** : లూకా ప్రత్యేకించి శ్రోతలను తెలియజేయలేదు. అయితే, యేసు తన ఉపమానమునందు రెండు గుంపులను గుర్తించెను గనుక, పరిసయ్యులు మరియు సుంకరులు, తన శిష్యులతో పాటుగా వారును యుండియుండ వచ్చును. (లూకా 15:1,2, 17:20-22).

**ఉద్దేశము** : యేసు రెండు లేదా అంతకంటె యెక్కువ లక్ష్యములను కలిగి యుండవచ్చును. ఒకటి, ఆయన పరిసయ్యులతో సంభాషణను వారిని రాజ్యములోనికి మార్చవలెనను చిన్న ఆశతో కొనసాగించెను, అయితే వారు ఆయన శిష్యుల కొరకు మరియు ఇతరుల కొరకు రాజ్యమునందలి జీవ నియమములను బహిరంగముగా బోధించు అనేక అవకాశములను యేసునకు కలుగజేసిరి. పరిసయ్యులతో ఈ "మాటల యుద్ధము" మొదలిడెను మరియు అది యేసుయొక్క ప్రసిద్ధితో వృద్ధి చెందెను. లూకా 5:21,30; 6:2; 7:36-39; 11:37-12:1 (పరిసయ్యులపై యేసు చేసిన నిర్ణయములను గమనింపుము). 14:1-3; 15:2; 16:14; 17:20 చూడుము. పరిసయ్యుల యొక్క భయము, యేసును బహిరంగముగా అంగీకరించకుండ యూదా నాయకులను కట్టి పడవేసెను (యోహాను 12:42). పరిసయ్యులు, యూదులు, నాయకులు యేసు బంధించునట్లు మరియు తరువాత ఆయనను సిలువవేయునట్లు రోమనులను ఒప్పించుటకు వ్యూహము చేసినవారైయున్నారు (యోహాను 11:47-53; లూకా 23:1,2).

ఫలితముగా రెండవ లక్ష్యము, యేసు తన ఉపమానమునందు పరిసయ్యులను స్వనీతి పరులైన దురభిమానులు అని వర్ణించి లేఖనములన్ని నెరవేరుటకు ఆయనను చంపునట్లు వారిని రెచ్చగొట్టెను.

యేసు యొక్క ముఖ్యమైన లక్ష్యము ఎల్లప్పుడు "నశించిన దానిని వెదకి రక్షించుటకై" యున్నది. ఆయన సాధనములలో ఒకటి రాజ్యసువార్త ప్రకటించుట, ఈ ఉపమానము యొక్క ఒక లక్ష్యము దేవుని రాజ్యమునందలి జీవనియమమును మనము అర్థము చేసుకొనుటకు సహాయము చేస్తుంది. (లూకా 19:10; 4:43; మత్తయి 13:10,11,35).

## ఉపోద్ఘాతము

యేసు చెప్పిన ఉపమానమును అభినందించుటకు చదువరి విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట అను బోధను అర్థము చేసుకోవలసిన అవశ్యకతను కలిగియున్నాడు. అనుకూలమైన సొంత వ్యక్తిత్వమును కొనసాగించునట్లు సహాయము చేయుటకు నీతి అను వరమును దేవుడు తన బిడ్డలకు యిచ్చును. ధర్మశాస్త్ర క్రియల క్రిందవున్న వ్యక్తి ఈలాగు అరచుచున్నాడు "అయ్యో, నేనెంత దౌర్భాగ్యుడను? ఇట్టి మరణమునకు లోనగు శరీరము నుండి నన్నెవడు విడిపించును? మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను" (రోమా 7:24,25) అనేది జవాబైయున్నది. పౌలు రోమాలో వున్న క్రైస్తవులకు ఈలాగు చెప్పెను, "కాబట్టి యిప్పుడు క్రీస్తు యేసు నందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు." (రోమా 8:1) మనము ఈలాగు అడుగవచ్చును, "ఎలాంటి నియమమును బట్టి? క్రియలను బట్టియా? కాదు, విశ్వాస న్యాయమునుబట్టియే" (రోమా 3:27). గలతీ 2:20,21; 3:21-26 కూడా చూడుము. ఈ క్రింద పేర్కొన్న లేఖనమును బట్టి, ఈ లోకము మనలను వేషధారులు అనినప్పటికిని, దేవుని యొక్క దృష్టిలో విశ్వాసము నందు కొనసాగుచున్న క్రైస్తవుని యొక్క రూపము వెలుగొందు చుండును.

> *దేవుని చేత ఏర్పరచబడిన వారి మీద నేరము మోపువాడెవడు? నీతిమంతులుగా తీర్చువాడు దేవుడే శిక్ష విధించువాడెవడు? చనిపోయిన క్రీస్తు యేసే అంతేకాదు, మృతులలో నుండి లేచినవాడును దేవుని కుడిపార్శ్వమున ఉన్నవాడును మనకొరకు విజ్ఞాపనము కూడ చేయువాడును ఆయనే"*
>
> *రోమా 8:33,34.*

నీతి అను దేవుని వరము మన తండ్రితో సమాధానమును ఇచ్చును మరియు "క్రీస్తునందు" ఆరోగ్యకరమైన ఆత్మీయ వాతావరణమును మన కొరకు ఆయన యేర్పరచునటు చేయును. మనము

మరణమునుండి జీవములోకి దాటితిమి మరియు మరణము యొక్క అధమ లక్షణముల నుండి జీవము యొక్క ఉన్నత లక్షణములకు మన వ్యక్తిత్వమును మరియు ప్రవర్తనా లక్షణములను మార్చుకొనుటకు మనము కృషి చేయుచున్నాము గనుక మనము నీతిమంతులుగా లెక్కించబడుదుము (రోమా 5:18).

మన సహోదరులనందరిని ప్రేమించుచున్నాము గనుక మనము మరణములో నుండి జీవములోనికి దాటియున్నామని మనము యెరుగుదుము (1 యోహాను 3:14). మనము నీతిక్రియలను చేయుటనుబట్టి దేవుని యెదుట అతిశయపడరాదు, మన బలహీనతను మరియు అజ్ఞానమును బట్టి మనము దోషభారమును మోయుచున్నాము కదా. మనము నీతిని అనుకరింతుము మరియు సమస్త కృపావరమును అంగీక రింతుము. యేసు నీతిమంతుడై యున్నట్లుగా మనము నీతిమంతులుగా లెక్కించ బడుదుము మరియు ఆయన నూరుశాతము సంపూర్ణుడు (100%) (1 యోహాను3:7). అయితే వ్యత్యాసము యేమైయున్నదనగా ఆయన సమస్త విషయమునందు నీతిని చేసెను గనుక ఆయన నీతిమంతుడైయున్నాడు, మరియు క్రీస్తునందు దేవుని కృపా సనముపై విశ్వాసముచే మనము జీవించుచున్నాము గనుక మనము నీతిమంతులుగా లెక్కించబడుదుము.

దేవుని సింహాసనమునెదుట యేసుక్రీస్తు అంతటి స్థాయిలో నీతిమంతులుగా నిలువబెట్టిన విశ్వాస నియమము అనగానేమి? “మనము నీతిమంతులుగా తీర్చ బడునట్లు యేసు మృతులలో నుండి లేపబడెను” అను లేఖనము యొక్క అర్థము యేమైయున్నది? అపొస్తలుడైన పౌలు, దైవావేశముచే, రోమా పత్రిక యందు, ప్రత్యేకించి మూడు నుండి ఐదు అధ్యాయములు వరకు, ఈ ప్రశ్నలకు సుస్పష్టమైన సమాధానములు మనకు అందించెను. విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చ బడుటను అర్థము చేసుకొనుటకు, ఈ మూడు వ్యవస్థల యొక్క విశిష్టతలను గూర్చి మనము యోచించవలసిన అవసరతయున్నది: (1) యేసురక్తము మరియు ఆయన యాజకత్వము, (2) క్రైస్తవుని యొక్క విశ్వాసము మరియు (3) మన తండ్రియైన దేవుడు, యేసు రక్తము నందలి క్రైస్తవుల యొక్క విశ్వాసమును బట్టి సమాధాన పరచువాడైయున్నాడు. దయచేసి ఈ క్రింది లేఖనమును క్రియ చేయుచున్న పై మూడింటి యొక్క విశిష్టతను గ్రహించుటకు చదువుము.

*ఇట్లుండగా ధర్మశాస్త్రమునకు వేరుగా దేవుని నీతి బయలు పడుచున్నది దానికి ధర్మశాస్త్రమును ప్రవక్తలును సాక్ష్యమిచ్చుచున్నారు. అది యేసు క్రీస్తు నందలి విశ్వాసమూలమైనదై, నమ్మువారందరికీ కలుగు దేవుని నీతియై యున్నది. ఏ భేదమును లేదు అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవు చున్నారు. కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే, క్రీస్తు యేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు. పూర్వము చేయబడిన పాపములను దేవుడు తన ఓరిమి వలన ఉపేక్షించినందున, ఆయన తన నీతిని కను పరచవలెనని, క్రీస్తుయేసు రక్తమునందలి విశ్వాసము ద్వారా ఆయనను కరుణా ధారముగా బయలుపరచెను. దేవుడిప్పటి కాలమందు తన నీతిని కనుబరచు నిమిత్తము, తాను నీతిమంతుడును యేసునందు విశ్వాసము గలవానిని నీతిమంతునిగా తీర్చు వాడునై యుండుటకు ఆయన ఆలాగుచేసెను.*

*రోమా 3:21-26.*

క్రైస్తవుని యొక్క విశ్వాసమును దేవుడు దృష్టించుచున్నాడనునది ఈ లేఖనభాగము నందు వివరించబడిన క్రియయైయున్నది. ఆమె లేదా అతడు దైవీకమైన బోధలను వినుట వలన, గ్రహించుటవలన నమ్ముటవలన మరియు విధేయతచూపుట వలన విశ్వాసము వచ్చును, క్రైస్తవుల యొక్క ఆ విశ్వాసమును బట్టి దేవుడు ఉగ్రత చూపుట కంటె శాంతిని చూపువాడై యున్నాడు. దేవుడు సమాధానబలి అర్పణగా బహిరంగముగా సిలువలో కనుపరచబడిన యేసును గూర్చి క్రైస్తవులు నేర్చుకొనవలెను. గుర్తుంచు కొనుము, విశ్వాసమనునది నిరీక్షింపబడు వాటియొక్క నిజస్వరూపమును, అదృశ్య మైనవి ఉన్నవనుటకు ఋజువునై యున్నది (హెబ్రీ 11:1). క్రైస్తవులు, అతడు లేదా ఆమె సిలువను గూర్చి వినిన సువార్తయందు విశ్వాసముంచి యున్నారు గనుక యేసు రక్తము నిజస్వరూపమై యున్నది. యేసురక్తము నందు క్రైస్తవులు విశ్వాసముంచి యున్నారు గనుక, క్రైస్తవులు దేవునిచే నీతిమంతులుగా తీర్చబడుదురు, ఆయన నీతి మంతునిగా తీర్చువాడైయున్నాడు. ఇది ఒక్కసారి సంభవించే కార్యముకాదు, కాని క్రైస్తవులు నిరంతరము నీతిమంతులుగా “తీర్చబడుచునుందురు” (1 యోహాను 1:7).

మనము నీతిమంతులుగా తీర్చబడు నిమిత్తము యేసు లేపబడెను (రోమా 4:25). పైన పేర్కొన్న లేఖనభాగమునందు యేసు తన స్వరక్తమును అర్పించునట్లు మన ప్రధానయాజకుడుగా పనిచేయుచున్నాడు, అక్కడ దేవుడు నీతిమంతుడును మరియు యేసునందు విశ్వాసముంచు వానిని నీతిమంతునిగా తీర్చువాడునైయున్నాడు (హెబ్రీ 8:1-3). హిలస్టేరియన్ (hilasterion) అను గ్రీకుపదమురోమా 3:26నందు “కరుణాధారము” అని హెబ్రీ 9:5 నందు “కరుణాపీఠమని” అనువాదము చేయబడెను. అది యేసు సిలువపై మరణించి నప్పుడు చినిగిపోయిన తెరవెనుక నుండు కరుణాపీటమై యున్నది. క్రైస్తవులు ఇప్పుడు దేవుని సింహాసనము నొద్దకు ధైర్యముగా రావచ్చును, అయితే మనము ఇప్పటికి “ఆదాము నందు”/“క్రీస్తునందు” ఉన్నాము గనుక, మనకు కరుణాధారబలి అవసరమైయున్నది, దానియందు దేవుడు సమాధానము నొందును లేదా శాంతి నొందును.

మన భౌతిక శరీరమునందు మనము మంచి, చెడుల జ్ఞానమును కలిగి యున్నాము. అప్పటినుండి ఇది మనలను పాపము, మరణము అను సమస్యలోనికి నెట్టివేసెను. మనము తిరిగి జన్మించినప్పటికిని ఖచ్చితముగా అది సమస్యలను కలిగించుటను కొనసాగించుచున్నది. మనము ప్రతిక్షణము కృపాసనము పై మన జీవితమును జీవించవలెను మరియు అప్పుడు దేవుడు

మనలను నీతిమంతులుగా లెక్కించును. కృప ద్వారా అనుగ్రహించిన ఈ వరమునుబట్టి దేవునికి కృతజ్ఞతలు. "ఆలాగే నిత్యజీవము కలుగుటకై, నీతిద్వారా కృపయు మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా.... కృప అపరిమితముగా విస్తరించెను" (రోమా 5:21).

విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట అనుబోధ క్రైస్తవ యుగముతో వచ్చిన ఒక క్రొత్తబోధకాదు. అది హేబెలు, అబ్రాహాము మరియు దావీదుపట్ల పని చేసెను. హెబ్రీ. 11:4; ఆది 15:6; రోమా 4:6 చూడుము. అయితే, బలి అర్పణ యొక్క విలువ ఇప్పుడు పరిపూర్ణమైనది. అందు చేత, మనము ధైర్యముగా దేవుని సింహాసనము నొద్దకు రాగలము (హెబ్రీ. 10:5-10).

## పాఠము

ఇప్పుడు ఈ పాఠము కొరకైన మన పాఠ్యభాగమునందలి ఉపమానమును జాగ్రత్తగా పరిశీలించుదుము. ఇద్దరు వ్యక్తులు ప్రార్థించుటకు దేవాలయమునకు యెక్కిపోయిరి. ఒకడు నీతిమంతుడుగా తీర్చబడి ఇంటికి వెళ్లెను. మరొకడు ఆలాగు కాకుండ వెళ్ళెను. వ్యత్యాసమును కలుగజేసినది యేమైయున్నది? అది దేవునిపట్ల, మానవులపట్ల మరియు వారిపట్ల వున్న వారియొక్క వైఖరియైయున్నది. పరిసయ్యుని యొక్క వైఖరి తాను నీతిమంతుడనని తనపట్ల తాను కలిగివుండును. అందుచేత, దేవునిపట్ల మరియు మానవులపట్ల అతనియొక్క వైఖరి సామాన్యమైనదిగా నుండును. ఈ పాఠమునందు "నీతి" అను పదము డికాయియాయ్ (dikaioi) అను గ్రీకుపదము నుండి అనువధించబడెను మరియు అది పక్షపాతము లేదా దురభిప్రాయము లేని "నీతి"ని తెలుపుచున్నది. ఈ నిర్వచనము Vine's Expository Dictionary of Biblical Words నుండి తీసుకొనబడెను. యేసు దేనిని గూర్చి మాట్లాడుచున్నాడో అది మనలను మనము కొలచుటకు ప్రామాణికమైయున్నది (2 కొరింథి 5:12). అది దేవుని నీతి (రోమా 6:18). అపొస్తలుడైన పౌలు తన జీవితములో ఒకసారి ఇటువంటి పరిసయ్యుల నిశ్చితాభిప్రాయమును కలిగి యుండెను (ఫిలిప్పీ 3:4-6). తను మార్పునొందిన తరువాత ఆయన తననుతాను, ఇతరులను మరియు దేవునిని భిన్నమైన వైఖరితో దృష్టించెను (ఫిలిప్పీ 3:7).

దేవుడు మానవులను తన పిల్లలుగా నుండుటకు సృజించెను గనుక ఆయన మనలో మహిమనొందుట కొరకైన సహజకోరికను పెట్టెను (1 కొరింథి. 2:7; ప్రకటన 21:7). ఆయన మనకు స్వపరీక్ష చేసుకొను సహజలక్షణమును కూడా అనుగ్రహించెను (2 కొరింథి. 13:5). నీతిమంతునిగా మనలను మనము కొలచుకొనుట మనకు చాలా ప్రాముఖ్యమై యున్నది. లేకపోయినట్లయిన, నీతిపరులము కాదు అను మన దోషారోపణ మన మహిమను దోచుకొనును. మనము ఒక్క క్షణము యదార్థ వంతులుగా ప్రవర్తించుదము. నీకు తెలిసిన అనేకులు యేసు ఉపమానము నందలి ఇద్దరిలో బాగుగా ఎవరికి చెందిన వారిగానున్నారు? ఈ రెండు ఉదాహరణలతో యేసు అత్యంత లోతుగా వెళ్లెను. మనలో అనేకులము ఈ రెండు కొనలకు మధ్యన ఎక్కడో ఒకచోట వున్నారు - అంత విధేయులముగా లేము, అలాగని పరిసయ్యుని వలె అంత గర్విష్ఠులుగాను లేము.

మన నీతిని కొలచు మన ప్రమాణము విషయంలో - లేదా దేవునికి మరియు మన సహచరునికి సంబంధించి మన ప్రవర్తన విషయంలో ఒక ఖచ్చితమైన నిర్ణయము నకు క్రైస్తవులు రావలసిన ఆవశ్యకతయున్నది. అపొస్తలుడైన పౌలు రోమీయులకు వ్రాసిన తన పత్రికయందు మనకు ఈ సమస్యను గూర్చిన పరిష్కారము తెలిపెను. పౌలు ఈ పత్రిక వ్రాయు సమయమునకు సంఘము యూదులతో మరియు అన్యులతో కలసియున్నది. ఒక్క సమస్య వారియొక్క "ప్రేమ విందులను", లేదా సంఘ విహార యాత్రలను పాడుచేసెను, యే గుంపు నీతిమంతులై యుండెను లేదా నీతిమంతులుగా తీర్చబడెను, మరింత నీతిమంతులై యుండిరి అనుటను గూర్చిన సమస్యయైయున్నది. పౌలుసంఘములో ఇలాంటి సంభాషణను గూర్చి ముందుగానే యెరిగియున్నాడు. ఆయన పత్రికలోని మొదటి రెండున్నర అధ్యాయములయందు యూదులు మరియు అన్యుల ఇద్దరి పరిస్థితిని గూర్చిన స్పష్టమైన విశ్వాసమును వివరించెను, మరియు ఎవ్వడు నీతిమంతుడుకాదు అని వారిని గూర్చి ఒక నిర్ణయమునకు వచ్చెను:

> "ఆలాగైన ఏమందుము? మేము వారికంటే శ్రేష్ఠులమా? తక్కువవారమా? ఎంతమాత్రమును కాము. యూదులేమి గ్రీసు దేశస్థులేమి అందరును పాపమునకు లోనైయున్నారని యింతకుముందు దోషారోపణ చేసియున్నాము. ఇందునుగూర్చి వ్రాయబడినదేమనగా -నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు" (రోమా 3:9,10).

ఎవరు నీతిమంతులు లేదా ఏది నీతిమంతులుగా తీర్చును అనుటను గూర్చిన ఈ తర్కము మనము అర్థము చేసు కొందము, అలాకాకపోయి నట్లయిన సమస్త యుద్ధములు, విడిపోవుటలు, మొదటిగా దెబ్బలాడుటలు మరియు తీవ్రమైన వాదములు కలుగును. "సరే నేను కొద్దిగా తప్పులోవున్నాను" అని ఒకడు కేవలము చెప్పగలిగినట్లయితే శాంతి నెలకొల్పబడుతుంది మరియు నాశనకరమైన యుద్ధములు తప్పించవచ్చును. ఈ లోకమునందలి ప్రజలు తమ ప్రవర్తయనందు కొద్దిగానైనను తప్పువున్నదని ఒప్పుకొనరు, ఎందుచేతననగా అది తమ మహిమను దోచుకొనును. క్రైస్తవులు తాము నీతిమంతులము కామని భావించగలరు మరియు తప్పక భావించాలి.

రెండు కారణములను బట్టి అట్లు చేయగలము : మొదటి కారణము - మనలను మనము, - మన స్వనీతితో కాక మరియు సమాజము యొక్క నీతితో కాక, కేవలము దేవుని యొక్క నీతితో కొలచు కొందము. మన యొక్క ఉద్దేశము ఈలాగున వుండవలెను, "... ప్రతి మనుష్యుడను అబద్ధికుడగును గాని దేవుడు సత్యవంతుడు కాకతీరడు." రోమా 3:4. మనము మానవ నీతి యొక్క ప్రమాణముచే కొలచు కొనరాదు, ఎందుచేతననగా అది క్షణభంగురము (రోమా 12:2).

నీతి యొక్క ప్రమాణము లేక పోయినట్లయితే, తీర్పువుండదు (తీర్పు తీర్చువాడు వుండడు) మరియు తీర్పు తీర్చు వాడు లేకపోయినట్లయితే మహిమవుండదు. ఏది మేటి గుమ్మడికాయ అని నిర్ణయించ డానికి యేర్పరచబడిన ప్రమాణము లేకపోయినట్లయిన మనకు కూరగాయల సంతలో పోటీలే వుండవు, మనకు నీలి రిబ్బనులు ఉండవు. పౌలు రోమా 3:1-6 నందు మన కొరకు పరిష్కారముంచెను. దేవుడు మనకు తీర్పు తీర్చుటకు మరియు బహుమతి నిచ్చుటకు పరిపూర్ణుడైయున్నాడు, ఎందుచేతననగా ఆయన పరిశుద్ధుడు, జ్ఞాని మరియు నీతిమంతుడు మనము ఆయన యొక్క నీతిని మన ప్రవర్తనను కొలచుటకు ఉపయోగించవలెను. అయినప్పటికి మనమాయన మహిమను పొందలేమని మనకు తెలుసు (రోమా 3:23).

రెండవకారణము, క్రైస్తవులు విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట అను బోధనుబట్టి తమ ప్రవర్తన నీతికాదు అని ఒప్పుకొనవలెను. ఏది నీతి మరియు న్యాయము అనుటకు దేవుని యొక్క నీతి అంతిమ కొలత అని విశ్వశించి మనము విశ్వాసము ద్వారా నడచుచున్నాము మరియు దానిని మనము మెరుగుపరచుకొనవలసి యున్నదని గ్రహించుదము. విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుటను బోధ యందు మనకు విశ్వాసము కలదు మరియు దేవుడు లెక్కించును, అదేమిటనగా ఆయన మనతో సహవాసము చేయుచున్నాడు గనుక మనము సమస్త విషయముల యందు నీతిని ఖచ్చితముగా చేతుము. ఇది వంచనలాగున అనిపించవచ్చును, ఈ బోధను మనకు అనుగ్రహించుటకు సిలువపై తన రక్తమును యేసు చెల్లించెను.

యేసు ఉపమానమునందలి పరిసయ్యుడు తన సమీకరణ నుండి దేవుని ప్రమాణములను విడచిపెట్టెను. దేవుని యొక్క లక్షణములతో బాగుగా పరిచయము గల ప్రజలు తమ్మును నీతిమంతులుగా దృష్టించరు. దేవునిని యెరుగుట అనగా ఆయన యొక్క నీతి ప్రమాణమును యెరుగుటయైయున్నది. దేవుడు పరిశుద్ధుడు గనుక ఆయన యొక్క ప్రవర్తన నీతియైయున్నది. పరిసయ్యుడు నిజముగా దేవుని యెరుగలేదు, అయితే ప్రార్ధన అతని యొక్క సొంత నీతి ప్రమాణములో భాగమై యున్నది, గనుక అతడు ప్రార్థించెను, అయితే అతని కొరకు అతను ప్రార్థించుకొనెను. అతని యొక్క నీతి అతని సొంత ప్రమాణములపై ఆధారపడియున్నది. అతడు యేర్ప రచుకొన్న నీతితో తమ్మునుతాము కొలచుకొనని వారిని నీతిని అతిక్రమించు వారిగా దృష్టించెను.

అతడు తన సొంత ప్రమాణికము కంటే ఎక్కువైన నీతిని అతడు తలంచలేదు గనుక విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుటను వెదకుటలో అతడు అసమర్థుడైయుడెను. అతడు మరియు అటువంటి దృక్పథం గల ఇతర ప్రజలు ప్రపంచమునందలి మిగతా ప్రజలనందరిని అలక్ష్యము చేయుదురు. పరిసయ్యులు యేసును అలక్ష్యముచేసిరి మరియు ఆయనను సిలువవేసిరి. వారు వారి యొక్క సొంత మత ప్రకారము న్యాయము చేయువారై యున్నారు. అటువంటిదే మతము నందలి న్యాయమును సమ్మతించు వారందరి విషయంలో నేడు సత్యమై యున్నది. వారు పాపులు కాని ఎన్నడు నీతిమంతులుగా తీర్చబడలేదు. పరిసయ్యులను పోలిన ఇటువంటి వర్గ ప్రజలు ఈ ప్రపంచమునందు అశాంతికర పద్ధతులలో విధ్వంశమును కలుగజేసిరి మరియు కలుగజేయుచుండిరి. వాటిని మనము మత యుద్ధములని పిలచుచున్నాము. సంఘములు ఇతర మతములకు వ్యతిరేకముగా యుద్ధము చేయు చున్నవి. సంఘములు సంఘములకు వ్యతిరేకంగా యుద్ధములు చేయుచున్నవి. క్రీస్తు సంఘములు విడిపోవుచున్నవి. ఈ ఉపమానము ఇటువంటి వాటన్నిటిని గూర్చి తెలుపుచున్నది.

*అయితే సుంకరి దూరముగా నిలుచుండి, ఆకాశము వైపు కన్నులెత్తుటకైనను ధైర్యము చాలక రొమ్ముకొట్టుకొనుచు - దేవా, పాపినైన నన్ను కరుణింపుమని పలికెను. అతని కంటె ఇతడు నీతిమంతుడుగా తీర్చబడి తన యింటికి వెళ్లెనని మీతో చెప్పుచున్నాను. తన్నుతాను హెచ్చించు కొనువాడు తగ్గింపబడుననియు తన్నుతాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడుననియు చెప్పెను.*

*లూకా 18:13,14.*

ఈ సుంకరి (పన్నులు వసూలు చేయువాడు) ఒక చెడ్డవ్యక్తి అని భావించరాదు. అతడు ఉద్దేశపూర్వకముగా చెడుచేసినవాడైనట్లయిన అతడు ఇంటికి నీతిమంతుడుగా వెళ్లియుండెడివాడు కాడు. అతడు ప్రతిదినము వెళ్లి ప్రజలను మోసగించి, తరువాత ఇంటికి వెళ్లుచు మార్గమధ్యమున దేవాలయములోనికి వచ్చి నీతిమంతుడుగా తీర్చబడెడివాడు కాదు. అతడు స్వనీతిపరుడు. అతడు తన్నుతాను పాపిగా దృష్టించెను, ఎందుచేతననగా అతడు దేవుని యొక్క స్వభావమును తన యొక్క నీతిప్రమాణముగా ఉపయోగించెను. అది అతని మోకాళ్ళు వంగునట్లు చేసెను.

ఇట్టి విధమైన వ్యక్తి యేసు యొక్క బోధలకు స్పందించును. ఈ సుంకరిదేవునికి చాలామంచి దత్తపుత్రుడు - దాసుడు - గృహనిర్వాహకుడై యుండెను. అతడు ఆత్మీయ పరిధిని గుర్తించియుండెను. అతడు భౌతికమునందు విశ్వాసముంచ లేదు. ఆత్మీయ పరిధినందలి ప్రమాణములను అనుసరించి, తను పాపియై యుంటినని అతడు యెరిగెను. అతడు నీతిమంతుడుగా తీర్చబడి ఇంటికి వెళ్లెను. ఇటువంటి మార్గమును మాత్రమే క్రైస్తవులు నిత్యత్వపు ఇంటికి వెళ్ళుదుమని ఆశించవలెను మరియు అయితే మనము మన క్రియలనుబట్టి తీర్పు తీర్చబడుదుమని కూడా గుర్తించవలెను (యోహాను 5:28,29). క్రైస్తవులు తాము నీతిమంతులుగా తీర్చబడుటనుబట్టి దేవునితో సమాధానమును అనుభవించుచున్నారు గనుక ఆత్మీయముగా వృద్ధినొందగలరు మరియు దేవునిని సంతోషపెట్టు శ్రేష్టమైన పనులు చేయుదురు (తీతు. 2:14; 3:1,8,14).

## చర్చించుట కొరకైన ప్రశ్నలు

1. ఎందుకు దేవుడు మానవులకు విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చ బడుదుమను బోధను అనుగ్రహించెను?

2. విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడు బోధలో మూడు శక్తివంతమైన మూలకాలు ఎలా పనిచేస్తాయి?
3. విశ్వాసులైన క్రైస్తవులు కొరకు ఈ బోధ ఏమి చేస్తుంది?
4. ఈ ఉపమానమును చెప్పుట కొరకు యేసు యొక్క లక్ష్యములై యున్న కొన్నింటిని పేర్కొనుము?
5. తన్ను గూర్చిన పరిసయ్యుని యొక్క వైఖరి ఎట్లు దేవునితో మరియు మానవునితో గల సంబంధమును ప్రభావితము చేసెను?
6. ఈ పరిసయ్యుని వేదాంతము అప్పుడు, ఇప్పుడు లోకములో కష్టములు ఎలా కలుగజేస్తున్నదో వివరించుము
7. పరిసయ్యుడు తన ప్రవర్తనకు కొలతగా ఉపయోగించుటకు తిరస్కరించిన ప్రమాణికమును పేర్కొనుము?
8. ఎందుకు పరిసయ్యుడు నీతిమంతుడుగా తీర్చబడకుండ ఇంటికి వెళ్లెను?
9. కోర్టు రూము వెలుపల న్యాయమూర్తి యొక్క విలువ ఏమిటి?
10. మన మీ పాఠములో చదివిన సిద్ధాంతమునుండి ఇష్టపూర్వకముగా పాపము చేయువారు ఎలా మినహాయింపబడిరో వివరించుము.